




PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి : 05 సంచిక : 128 పేజీలు : 8

గురువారం16-10-2025 వెల : 5/-

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD







## రేవంత్ పర్యటనలో కనిపించని కొండా సురేఖ

### -దొంతి మాధవ రెడ్డి తల్లికి నివాళులు అర్పించిన సీఎం



హన్మకొండ (ప్రశ్న న్యూస్)హనుమకొండలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించిన కారణంగా పిజిఆర్ గార్డెన్ లో నిర్వహించిన స్మారక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమానికి జిల్లాలోని ముఖ్య నాయకులు అందరూ హాజరు కాగా, కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఇప్పటికే తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ వ్యవహార శైలి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికర చర్చకు కారణంగా మారింది. నిన్న కొండా సురేఖ ప్రైవేట్ ఓఎస్డి సుమంత్ ను పదవి నుండి తొలగించిన

మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్



### -నేరుగా రంగంలోకి గులాబీ బాస్.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నా కొద్దీ రాష్ట్రంలో రాజకీయం వేడెక్కుతోంది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. మరో ప్రధాన పార్టీ బీజేపీ కూడా అభ్యర్థిని ప్రకటించి తామేం తక్కువకాదంటోంది. అయితేఅందరికంటే ముందుగా అభ్యర్థిని ప్రకటించిన బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తోంది. ఎలాగైనా సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికరమైన వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నట్లు రాజకీయ వర్గాల్లో టాక్ నడుస్తోంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతోఉప ఎన్నికలు

మిగతా 2లో

# కల్వకుంట్ల కవిత

# జాగృతి జనం బాట

- పోస్టర్ ఆవిష్కరించిన కవిత
- పోస్టర్‌పై తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోలు
- సామాజిక తెలంగాణ అన్నందుకు తన మీద కుట్రలు చేశారన్న కవిత
- నాపై కుట్ర చేసి బీఆర్ఎస్ నుంచి బయటకు గెంటేశారు
- అందుకే కేసీఆర్ ఫోటోను ఉపయోగించడం లేదన్న కవిత






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాజకీయాల్లో కవిత ఎపిసోడ్ రోజురోజుకూ తీవ్ర ఆసక్తికరంగా మారుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన భవిష్యత్ కార్యాచరణపై దృష్టిసారించారు. ఈ క్రమంలోనే తెలంగాణ జాగృతి కార్యాలయంలో జాగృతి జనం బాట యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను తాజాగా విడుదల చేశారు. త్వరలోనే తాను చేపట్టనున్న ప్రజాయాత్రకు సంబంధించిన పలు వివరాలను ఆమె పంచుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, తన భవిష్యత్ ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ గురించి మాట్లాడిన కవిత ఒక పార్టీకి కేసీఆర్ అధ్యక్షుడు అని ఆ పార్టీ నుంచి తనను సస్పెండ్ చేశారని అందుకే ఆయన ఫోటో పెట్టుకుని యాత్ర చేయడం నైతికంగా సరైంది కాదని పేర్కొన్నారు. అందుకే కేసీఆర్ ఫోటో కాకుండా తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ ఫోటోలతో ఈ జాగృతి జనం బాట యాత్ర కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. కేసీఆర్ తన తండ్రి అని, ఆయన కడుపున పుట్టడం తన అదృష్టమని

మిగతా 2లో



## స్టాలిన్ సర్కార్ సంచలన నిర్ణయం

### -సినిమాలు, పాటలు, హోర్డింగ్స్ పై నిషేధం

చెన్నై (ప్రశ్న న్యూస్) త్రిభాషా సూత్రం అమలు విషయంలో కేంద్ర ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం మధ్య నెలకొన్న విభేదాలు మరింత తీవ్రం అవుతున్నాయి. ఈ వివాదాల నేపథ్యంలోనే.. విద్యా విధానంలో మార్పులు చేసిన ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం తాజాగా రాష్ట్రంలో హిందీ భాషకు వ్యతిరేకంగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో హిందీ భాషను నిషేధించే లక్ష్యంతో తమిళనాడు అసెంబ్లీలో ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ప్రతిపాదిత చట్టం రూపకల్పన, న్యాయపరమైన అంశాలపై చర్చించడానికి గాను మంగళవారం రోజు రాత్రి న్యాయ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల మధ్య అత్యవసర సమావేశం జరిగినట్లు సమాచారం. జాతీయ మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం ఈ బిల్లు రాష్ట్రం మొత్తం హిందీ హోర్డింగులు, సినిమాలు పాటలపై నిషేధం విధించబోతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ బిల్లును భారత రాజ్యాంగ నిబంధనలకు లోబడే రూపొందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలియజేస్తున్నాయి. మరోవైపు తమిళనాడుపై హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని డీఎంకేతో సహా అనేక రాజకీయ పార్టీలు గత కొంతకాలంగా ఆరోపణలు చేస్తున్నాయి. దీనిని అడ్డుకోవడంలో భాగంగానే డీఎంకే ప్రభుత్వం చట్టపరమైన చర్యలకు సిద్ధం అవుతోంది.

**ఇటీవలే కీలక తీర్మానాన్ని ఆమోదించిన శాసనసభ**

హిందీ భాషను బలవంతంగా రుద్దడానికి

మిగతా 2లో



## శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

### -దేశంలోనే ఏకైక మంత్రిగా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ వేదికపై ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో భాగంగా ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్ బోర్న్ లో జరిగే 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025' అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంపై

మిగతా 2లో

## నవంబర్ నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తా



- ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామన్న చంద్రబాబు
- పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని వెల్లడి
- ఆర్టీజీఎస్, ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయిపై సమీక్షలో సీఎం

2



## త్వరలో వందే భారత్ 4.0

### -రైల్వే మంత్రి కీలక ప్రకటన

2

## అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యం

### -మంగళగిరిలో నారా లోకేశ్



2లో

## నామినేషన్ వేసిన మాగంటి సునీత

### -వెంట కేటీఆర్, ముఖ్యనేతలు



2లో

## జూబ్లీహిల్స్ బరిలో దీపక్ రెడ్డి

### ప్రకటన విడుదల చేసిన బీజేపీ



2

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 16 అక్టోబర్2025

# కల్వకుంట్ల కవిత జాగృతి జనం బాట

పేర్కొన్నారు. అదే సమయంలో కేసీఆర్ ఫోటోను యాత్రలో ఉంచడం తన నైతిక విలువలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఈనెల 25వ తేదీన ప్రారంభం కానున్న ఈ యాత్ర ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.మరోవైపు గతంలో ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతిపై స్పందించిన కవిత జాగృతి ఏర్పాటు చేసినప్పుడు కేసీఆర్ ఆలోచనలు లేకుండానే ప్రారంభించామని తేల్చి చెప్పారు. తాను బీఆర్ఎస్‌లో చేరినపుడు మాత్రమే కేసీఆర్ ఫోటోను ఉంచానని తెలిపారు. భౌగోళిక తెలంగాణను సాధించాం కానీ ఇంకా సామాజిక తెలంగాణ సాధించలేదని తాను చెప్పానని ఆ మాటల కారణంగానే తనను పార్టీ నుంచి వెళ్లగొట్టారని కవిత ఆరోపించారు. సామాజిక తెలంగాణ కోసం తాను అప్పుడు పోరాడానని ఇప్పుడు కూడా పోరాడతానని స్పష్టం చేశారు. ప్రజలే తన గురువులని అందుకే ప్రజల దగ్గరికి వెళ్లాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు కవిత వివరించారు. హైదరాబాద్‌లో కూర్చొని జిల్లాల్లో నెలకొన్న సమస్యల గురించి మాట్లాడటం సరైంది కాదని అందుకే ప్రతీ జిల్లాలో జాగృతి జనం బాట పేరుతో 2 రోజులపాటు యాత్ర చేస్తానని తెలిపారు. నాలుగు నెలలపాటు ఈ జాగృతి జనం బాట యాత్ర కొనసాగుతుందని కవిత వివరించారు. యాత్రలో అందరి సలహాలు, సూచనలు తీసుకుంటామని గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు చాలా తెలివైన వాళ్లని వారికి అన్నీ తెలుసని పేర్కొన్నారు. తెలంగాణ యువత, మహిళలను మరింత చైతన్యవంతులను చేస్తామని వెల్లడించారు.మరోవైపు ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సానుకూలంగా లేదని విమర్శలు చేశారు. ప్రజల సమస్యలు పక్కనపెట్టి ప్రతిపక్షాలను వేధించే పనిలోనే ప్రభుత్వం పూర్తిగా నిమగ్నమై ఉందని కవిత ఆరోపించారు. దీంతో ఇప్పుడు తెలంగాణలో అనిశ్చితి వాతావరణం నెలకొందని మండిపడ్డారు.

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే లక్ష్యం

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ "ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్‌కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకు వచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్‌ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స్‌కవేటర్స్‌ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసేవారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎకోసిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చాను. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయాను. నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నాను. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను" అని లోకేశ్ అన్నారు.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని తనను చాలామంది కోరారని, అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పానని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. 53 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరానని, తనను ఏకంగా 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సహచర మంత్రులు, ఇలా ఎవరైనా మంగళగిరి కోసం పని అంటే కాదని చెప్పేవారు లేరని అన్నారు. ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బుల్డోజర్‌ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను మంగళగిరిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తానని, గూగుల్ ఎంత ముఖ్యమో ఈ డీలర్ షిప్ కూడా తనకు అంతే ముఖ్యమని అన్నారు.

**గూగుల్‌తో పాటు డీలర్‌షిప్‌లు కూడా ముఖ్యమే**

"డీలర్‌షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్‌కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబుని చూసే నేను ఇది నేర్చుకున్నాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్‌షిప్‌ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకోసిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్‌షిప్‌లను కూడా మంగళగిరి ఏర్పాటు చేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నాను. లక్ష్మీ గ్రూప్‌ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ అన్నారు.

**దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం**

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటానని, దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని లోకేశ్ అన్నారు. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉందని, అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యమని లోకేశ్ చెప్పారు. అనంతరం ఎక్స్‌కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె. జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె. వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో వందే భారత్ 4.0

## -రైల్వే మంత్రి కీలక ప్రకటన

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)పాత రైల్వే పెట్టెలు, ఇంజన్ల స్థానంలో భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లకు ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎంతో ఆదరణ లభిస్తోంది. దీంతో మరిన్ని కొత్త మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు ప్రవేశపెట్టడంతో పాటు స్లీపర్ రైళ్లను కూడా అందుబాటులోకి తెస్తున్నారు. ఇదే క్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మరో సంచలన ప్రకటన చేశారు. త్వరలో వందే భారత్ 4.0ను అభివృద్ధి చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. దేశీయ మరియు ఎగుమతి రైలు పెట్టెల డిమాండ్‌ను తీర్చడం లక్ష్యంగా వందే భారత్ 4.0 అభివృద్ధితో భారతదేశం రైల్వే ఆధునీకరణలో ఒక పెద్ద పురోగతిని సిద్ధం చేస్తోందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం జరిగిన 16వ అంతర్జాతీయ రైల్వే పరికరాల ప్రదర్శన ప్రారంభోత్సవం సందర్భంగా అన్నారు.తర్వాత తరం వందే భారత్ 4.0 సాంకేతికత, ప్రయాణీకుల సౌకర్యాలలో వరల్డ్ క్లాస్ బెంచ్‌మార్క్‌ను ఇది నిర్దేశిస్తుందన్నారు.

అప్‌గ్రేడ్ చేసే వందే భారత్ 4.0 రైలులో మెరుగైన టాయిలెట్లు, మెరుగైన సీటింగ్ , మెరుగైన కోచ్ పనితనం ఉంటాయని రైల్వే మంత్రి తెలిపారు. రాబోయే 18 నెలల్లో దీనిని ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.

ప్రస్తుతం వందే భారత్ 3.0 ఇప్పటికే అంతర్జాతీయ రైళ్లతో పోటీ పడుతోంది. జపాన్, యూరప్‌లోని రైళ్ల కంటే 52 సెకన్లలో 0 నుండి 100 కి.మీ. వేగాన్ని అందుకుంటుంది. అదే సమయంలో తక్కువ శబ్దం, కంపనాన్ని ఉత్పత్తి చేస్తుంది. దీన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తామని రైల్వే మంత్రి తెలిపారు. వందే భారత్ 4.0 తో పాటు, బుల్లెట్ రైలు నెట్‌వర్క్‌ల మాదిరిగానే ప్రత్యేకమైన హై-స్పీడ్ ప్యాసింజర్ రైలు కారిడార్‌లను అభివృద్ధి చేస్తామని రైల్వే మంత్రి తెలిపారు. గరిష్టంగా గంటకు 350 కి.మీ వేగంతో ప్రయాణించడానికి వీటిని రూపొందిస్తారు. ఈ కారిడార్లు వికసిత్ భారత్ కింద 2047 నాటికి దాదాపు 7వేల కి.మీ ప్రత్యేక మార్గాలను నిర్మించే ప్రణాళికలో భాగం. అలాగే అమృత్ భారత్ రైళ్లను కూడా వెర్షన్ 4.0కి అప్‌గ్రేడ్ చేస్తున్నారు. కొత్త తరం కోచ్‌లు, పుష్-పుల్ లోకోమోటివ్‌లు రాబోయే 36 నెలల్లో పరీక్షకు సిద్ధంగా ఉన్నాయి. భద్రత పరంగా మన స్వదేశీ ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ అయిన కవచ్ 4.0 ని అమలు చేస్తున్నారు. అయితే కవచ్ 5.0 350 కి.మీ. వేగంతో నడిచే రైళ్లకు సపోర్ట్ చేయనుంది. పూర్తిగా దేశీయంగా అభివృద్ధి చేసిన 2400-హార్స్‌పవర్ హైడ్రోజన్-శక్తితో నడిచే రైలును కూడా తయారు చేయనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. ఇందులో ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలను పాటించాలని తయారీదారులను మంత్రి కోరారు, నాసిరకం పదార్థాలను సరఫరా చేసేవారు బ్లాక్‌లిస్టింగ్‌తో సహా కఠినమైన చర్యలను ఎదుర్కొంటారని హెచ్చరించారు.

# డోర్ లాక్ వల్ల పెరిగిన మృతులు- నాన్ ఏసీ బస్సు ఏసీగా ఛేంజ్- రాజస్థాన్ ప్రమాదంలో కీలక విషయాలు

రాజస్థాన్‌లో చోటుచేసుకున్న బస్సు అగ్నిప్రమాదం దేశాన్ని షాక్‌కు గురిచేసింది. జైసల్మేర్‌లో మంగళవారం రాత్రి ఓ ప్రైవేట్ ఏసీ స్లీపర్ బస్సులో మంటలు చెలరేగి 20 మంది ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకంగా మారింది. ఈ ప్రమాదంపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ప్రారంభ దశలోనే కీలక విషయాలను వెల్లడించారు.

**డోర్ లాక్ అవడం వల్లే ప్రాణ నష్టం!**

ఏసీ స్లీపర్ బస్సులో అగ్ని ప్రమాదం సంభవించగానే ఆటోమేటిక్ డోర్ లాక్ సిస్టమ్ యాక్టివేట్ అయ్యిందని, అందువల్ల ప్రయాణికులు బయటపడలేకపోయారని జైసల్మేర్ అదనపు ఎస్పీ కైలాశ్ దాన్ తెలిపారు. "మంటలు చెలరేగిన వెంటనే తలుపు మూసుకుపోయింది. బస్సులోని ప్రయాణికులు తప్పించుకునేందుకు ప్రయత్నించినా తలుపు తెరుచుకోలేదు. అందుకే సీట్ల మధ్య, కిటికీల వద్దే మృతదేహాలు కన్పించాయి" అని ఆయన వివరించారు.

**ఆర్మీ సహాయం- భయానక దృశ్యాలు**

ఈ ప్రమాదం ఆర్మీ యుద్ధ స్మారకానికి సమీపంలో జరిగింది. గమనించిన ఆర్మీ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని రక్షణ చర్యలు చేపట్టారు. కానీ అప్పటికే మంటలు బస్సు మొత్తాన్ని ఆవహించాయి. బస్సుకు ఒకే డోర్ ఉండటంతో బయటపడడం కష్టమైపోయింది. కొంతమంది ప్రయాణికులు కిటికీలను బద్దలుకొట్టి తప్పించుకున్నారు. అయితే 19 మంది బస్సులోనే కాలిపోయి మరణించగా, మరో వ్యక్తి ఆసుపత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో డీఎన్ఏ పరీక్షల ద్వారా గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోంది.

**షార్ట్ సర్క్యూటా? బాణసంచా కారణమా?**

జైసల్మేర్ నుంచి బయల్దేరిన కేవలం 10 నిమిషాలకే ఈ ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. అయితే బస్సులో బాణసంచా (ఫైర్ క్రాకర్స్) కూడా ఉన్నాయా అన్న అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.

**అసలు బస్సు ఏసీదేనా?**

ఈ ఘటనతో రవాణా శాఖ అధికారులు కూడా దిగ్భ్రాంతికి



గురయ్యారు. చిత్తౌడ్‌గఢ్‌లో నమోదు అయిన ఈ బస్సు అసలు నాన్ ఏసీ బస్సుగా రిజిస్టర్ చేసి ఉన్నట్లు తెలిసింది. కానీ యజమాని నిబంధనలకు విరుద్ధంగా దానిని ఏసీ స్లీపర్‌గా మోడిఫై చేసినట్లు బయటపడింది. ఈ మార్పు గురించి ట్రాన్స్‌పోర్ట్ శాఖకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని అధికారులు తెలిపారు.

**కలెక్టర్ తనిఖీలు- రికార్డులు సీజ్**

ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిత్తౌడ్‌గఢ్ జిల్లా కలెక్టర్ ఆలోక్ రంజన్ స్వయంగా రవాణా కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నేమీచంద్ పారీక్స్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నీరజ్ షా నుంచి వివరాలు సేకరించారు. వారు ఇచ్చిన సమాచారం ప్రకారం, బస్సు మే 21న బిల్లింగ్ అయ్యి మూడు నెలల్లో బాడీ నిర్మాణం పూర్తి చేశారు. సెప్టెంబరులో రిజిస్ట్రేషన్ జరగ్గా, అక్టోబర్ 1న రోడ్డు మీదకు వచ్చింది. కేవలం 14 రోజులకే ఈ ఘోర ప్రమాదం జరిగింది.

**"మోడిఫికేషన్ ఎలా జరిగిందో విచారణలో తేలుతుంది"**

జిల్లా ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ నీరజ్ షా మాట్లాడుతూ, "ఈ బస్సు నాన్ ఏసీగా నమోదైంది. కానీ యజమాని ఏసీగా మార్పు చేసినట్లు తెలుస్తోంది. ఇది ఎలా జరిగిందో, ఎవరెవరికి సమాచారం ఉందో అన్నది దర్యాప్తు తర్వాత తేలుతుంది" అని తెలిపారు. ప్రమాదంలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనలపై బస్సు యజమానిపై కేసు నమోదు చేశారు. ఆయనకు చెందిన ఇతర బస్సులను కూడా అధికారులు తనిఖీ చేస్తున్నారు.

ప్రజల ఆగ్రహం %-% భద్రతపై ప్రశ్నలు

కొత్త బస్సు, ఆధునిక సదుపాయాలు ఉన్న వాహనంలో ఇంత భయానక ప్రమాదం జరగడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. బస్సుల్లో భద్రతా ప్రమాణాలపై, ఆటోమేటిక్ లాక్ వ్యవస్థలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రవాణా నిబంధనల ఉల్లంఘన, సాంకేతిక నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారవచ్చని జైసల్మేర్ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం ఘటనపై పోలీసు, రవాణా శాఖలు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టాయి.

# స్టాలిన్ సర్కార్ సంచలన నిర్ణయం

వ్యతిరేకంగా తమిళనాడు శాసనసభ ఇటీవల ఒక కీలకమైన తీర్మానాన్ని ఆమోదించింది. అధికార భాషలపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ నివేదికలోని సిఫారసులను అమలు చేయవద్దని ఆ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతూ సెప్టెంబర్ 9వ తేదీన రాష్ట్రపతికి పార్లమెంటరీ కమిటీ నివేదించిన సిఫారసులు తమిళం సహా ఇతర రాష్ట్రాల భాషలకు, వాటిని మాట్లాడే ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఆ తీర్మానంలో మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. హిందీయేతర భాషలు మాట్లాడే రాష్ట్రాలకు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీకి పార్లమెంటరీ కమిటీ సిఫారసులు వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొన్నారు. అప్పట్లో నెహ్రూ ఇచ్చిన హామీ ప్రకారం హిందీయేతర రాష్ట్రాలు కోరుకునేంత వరకు ఆంగ్లం అధికారిక భాషగా కొనసాగుతుంది. ఈ తీర్మానాన్ని తమిళనాడు అసెంబ్లీ పూర్తి మద్దతుతో ఆమోదించింది. ఈక్రమంలోనే తాజాగా హిందీ హోర్డింగ్‌లు, వినోద మాధ్యమాలపై నిషేధం కోరుతూ బిల్లును తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించడంతో అంతా ఆశ్చర్యపోతున్నారు.

# రేవంత్ పర్యటనలో కనిపించని కొండా సురేఖ

ప్రభుత్వం ఆమెకు ఊహించని షాక్ ఇచ్చింది. కొండా సురేఖ అటవీ శాఖలో డిప్యుటేషన్, బదిలీలు అన్ని సుమంత్ చెప్పినట్టే జరిగేవని తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.ఇక రేవంత్ సర్కార్ ఇచ్చిన షాక్ కు కొండ సురేఖ ఇంకా కోలుకోలేకపోతున్నారు. ఈ క్రమంలోనే ఆమె సీఎం రేవంత్ రెడ్డి హన్మకొండ లో పర్యటిస్తున్నా రాలేదని స్థానికంగా చర్చ జరుగుతుంది. ఇక మరోవైపు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కొండా సురేఖకు మధ్య ఉన్న విభేదాల నేపథ్యంలో ఆమె ఈ కార్యక్రమానికి హాజరు కాలేదని తెలుస్తుంది. కాగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించిన నేపధ్యం లో హన్మకొండ లోని పి జీ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించిన మాతృ యజ్ఞం కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్రపటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. అంతకుముందు హన్మకొండ లోగల ఆర్ట్స్ %ఒ% సైన్స్ కళాశాల మైదానం లోగల హెలిప్యాడ్ వద్ద కు చేరుకున్న ముఖ్యమంత్రి కి నగర మేయర్ గుండు సుధారాణి స్వాగతం పలికారు.ఈ సందర్భం గా హెలిప్యాడ్ వద్ద బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ముఖ్యమంత్రికి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ(సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సి ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ ఛైర్మెన్ సిరిసిల్ల రాజయ్య, లోక్ సభ సభ్యులు డా. కడియం కావ్య, బలరాం నాయక్ లు పాల్గొన్నారు. అంతేకాదు ప్రభుత్వ విప్ రామా చంద్రూ నాయక్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ,కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. అయితే కొండా సురేఖ ముఖ్యమంత్రి వచ్చినప్పటికీ కార్యక్రమానికి హాజరు కాకపోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# జూబ్లీహిల్స్ ప్రచారానికి కేసీఆర్

అనివార్యమయ్యాయి. ఆయన భార్య మాగంటి సునీత గోపీనాథ్‌ను బీఆర్ఎస్ బరిలోకి దింపింది. మంగళవారం (అక్టోబర్ 14) తమ అభ్యర్థికి కేసీఆర్ బీఫామ్ అందజేశారు. ఈ క్రమంలో అధైర్య పడొద్దని సునీతా గోపీనాథ్‌కు కేసీఆర్ ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. తాను కూడా జూబ్లీహిల్స్ ప్రచారంలో పాల్గొంటానని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

**జూబ్లీహిల్స్ రోడ్డు షోలో..**

ఈ ఏడాది ఏప్రిల్‌లో వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు కేసీఆర్ వచ్చారు. పవర్‌ఫుల్ స్పీచ్ ఇచ్చి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. అయితే ఆ తర్వాత కేసీఆర్ మళ్లీ ప్రజాక్షేత్రంలో కనిపించలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో అడుగుపెట్టబోతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల్ల గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలను ఎప్పటికప్పుడు పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్న కేసీఆర్ ఈ నెల 19 జూబ్లీహిల్స్‌లో నిర్వహించే రోడ్డు షోలో పాల్గొంటారని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు బీఆర్ఎస్ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ రోడ్డు షోలో పాల్గొనే విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించలేదు. కాగా, కేసీఆర్ ఒక్కసారి వస్తే చాలు అన్న భావనలో పార్టీ శ్రేణులు ఉన్నట్లు తెలుస్తోంది. మరి కేసీఆర్ వస్తారా లేక ఈ ఎన్నికలను కేటీఆర్, హరీశ్ రావు ప్రచారంతో సరిపెడతారా అనేది వేచి చూడాలి. అనేక సమీకరణాల తర్వాత కాంగ్రెస్ పార్టీ సీనియర్లను పక్కన పెట్టి నవీన్ యాదవ్‌ను రంగంలోకి దింపింది. ఆయనకు మజ్లిస్ మద్దకు కూడా ఉందని టాక్ వినిపిస్తోంది. పలుమార్లు ఇదే స్థానం నుంచి పోటీ చేసిన అనుభవం కూడా నవీన్ యాదవ్‌కు ఉండటంతో బీఆర్ఎస్‌కు గట్టి పోటీ ఇచ్చేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ వ్యూహాలకు పదును పెట్టాలి. కేసీఆర్ ప్రచారంలో పాల్గొంటే ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంది.

# శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

ఆయన కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ మేరకు ఆస్ట్రేలియా కౌన్సులేట్ జనరల్ హిల్లెరీ మెగిచీ ఆహ్వానం పలికారు. సదస్సులో భాగంగా తెలంగాణలోని లైఫ్ సైన్సెస్ రంగంపై ఆయన మాట్లాడనున్నారు. లైఫ్ సైన్సెస్ ప్రాముఖ్యతను వివరించనున్నారు. దేశంలో ఈ గౌరవం దక్కిన తొలి మంత్రిగా శ్రీధర్ బాబు నిలిచారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంతో ఈ సదస్సు కీలకంగా మారనుంది. మరోవైపు తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య కీలక పోరు నెలకొంది. ఈ క్రమంలో మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు అప్పుడే ఖారారైందన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ఓట్ చోరీ కి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని మండిపడ్డారు.

# నామినేషన్ వేసిన మాగంటి సునీత

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల ప్రక్రియ వేడెక్కింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అర్ధాంగి మాగంటి సునీత తన నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి ఈరోజు ఆమె షేక్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి తొలి సెట్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ స్థానాన్ని తిరిగి కైవసం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ అత్యంత పట్టుదలగా ఉంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకునేందుకు అక్టోబర్ 24వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

# జూబ్లీహిల్స్ బరిలో దీపక్ రెడ్డి ప్రకటన విడుదల చేసిన బీజేపీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసే అభ్యర్థిపై బీజేపీ ప్రకటన చేసింది. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డినే మరోసారి బరిలో ఉంచాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆ పార్టీ అధినాయకత్వం ప్రకటన విడుదల చేసింది. బీజేపీకి ఈ ఉపఎన్నిక ఛాలెంజ్ అనే చెప్పొచ్చు. గ్రేటర్ పరిధిలో ఆ పార్టీకి కార్పొరేటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్ లో జెండా ఎగరవేయాలని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే జూబ్లీహిల్స్ లో పాగా వేయాలని పార్టీ అధినాయకత్వం భావిస్తోంది. ఇందుకోసం ముగ్గురు పేర్లను పరిశీలించిన పార్టీ అధినాయకత్వం చివరగా లంకల దీపక్రెడ్డికే అవకాశం దక్కింది.జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రాధాన్యంగా తీసుకున్న రాష్ట్ర బీజేపీ, ఈ ఎన్నికను సమర్థంగా సమన్వయం చేసేందుకు ఉప ఎన్నిక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. పాబూత్ స్థాయి కార్యకలాపాల వరకు ఎన్నికల వ్యూహాలను సమన్వయం చేసే బాధ్యతలు చూస్తోంది. స్థానిక సమస్యలను సేకరించడం, ప్రచారాన్ని సమర్ధవంతంగా నడిపించడం వంటి బాధ్యతలను ఈ కమిటీ చేపట్టే పనిలో ఉంది. ఇక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం 3,87,206 మంది ఓటర్లు ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో పోలింగ్ శాతం 47.49 నమోదైంది. ఈ నియోజకవర్గం నుంచి మాగంటి గోపీనాథ్ వరుసగా 3 పర్యాయాలు విజయం సాధించారు. 2023 ఎన్నికల్లో మాగంటి 80,549 ఓట్లు సాధించగా సమీప కాంగ్రెస్ అభ్యర్థి అజాహరుద్దీన్కు 64,212 ఓట్లు దక్కాయి. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన దీపక్ రెడ్డికి 25,866 ఓట్లు దక్కాయి.

మరోవైపు ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేయనుండగా.. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్ బరిలో ఉండనున్నారు. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. అక్టోబర్ 22వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 24వ తేదీ దాకా ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. ఉప ఎన్నిక పోలింగ్ వచ్చే నెల 11న ఉంటుంది. 14న కౌంటింగ్ జరిగి ఆ తర్వాత ఫలితాలు వెల్లడిస్తారు.

# బీజేపీలో బీసీలకు చోటు లేదు

## -ఇది కిషన్‌రెడ్డి రాజ్యమన్న రాజాసింగ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక జరగనుంది. కాగా లేటెస్ట్ గా బీజేపీ ఆదిష్టానం అభ్యర్థిని ప్రకటించింది. లంకల దీపక్‌రెడ్డిని అభ్యర్థిగా ఖరారు చేస్తూ అనౌన్స్ మెంట్ ఇచ్చింది. ఈ క్రమంలోనే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం కిషన్ రెడ్డి రాజ్యం కిషన్ రెడ్డి రాజ్య అంటూ ఎమ్మెల్యే రాజాసింగ్ నినాదం చేశారు. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా, ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారన్నారు. కానీ రాష్ట్రంలో ఉప ఎన్నికలు కానీ వస్తే బీసీలనే మర్చిపోతారని ఫైర్ అయ్యారు. బీసీలు తెలంగాణ బీజేపీలో ఎక్కడున్నారో చెప్తారా అని కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. గతంలో తానెప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదని హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడానని గుర్తు చేశారు. కానీ ఈమొదటిసారి ఇలా మాట్లాడటానికి కారణం ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నారని చెప్పారు. ఇక బీజేపీ నుంచి పోటీలో ఉన్న లంకల దీపక్ రెడ్డికి అభినందనలు తెలిపారు. లంకల దీపక్‌రెడ్డి ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. 2023 ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.

ఇక ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, భారత రాష్ట్ర సమితి తరఫున సునీత బరిలో నిలిచారు. నవంబర్ 11వ తేదీన ఈ నియోజకవర్గానికి ఉపఎన్నిక జరుగనుంది. ఈ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మరోవైపు తెలంగాణలో శాసనసభ్యుల మరణం తర్వాత జరిగే ఉప ఎన్నికల్లో సానుభూతి పెద్దగా వర్కవుట్ అయినట్లు కనిపించట్లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2014 తర్వాత జరిగిన అయిదు అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఇది స్పష్టంగా కనిపించిందని చెబుతున్నారు. అయిదుసార్లు ఉప ఎన్నికలు జరిగితే నాలుగు సార్లు మరణించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఓటమి పాలయ్యారని జోష్యం చెప్తున్నారు. దాంతో ఈసారి ఏం జరగనుందని రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా చర్చ నడుస్తోంది.

## బాల్య వివాహాల రహితగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం బాల్యవివాహ లేని జిల్లాగా కావటానికి గాను దేవాలయాల్లో బాల్య వివాహాలు జరగకుండా నోటీస్ బోర్డు లను ఏర్పాటు చేయటకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తయారుచేసిన గోడ పత్రిక ను కలెక్టర్ రాహుల్ రాజ్ టి డబ్ల్యూ ఓ హేమ భార్గవి, తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఏ ఒక్క బాల్య వివాహాలు జరగకూడదని, అందుకోసం ప్రతి ఒక్కరూ చిత్త శుద్ధితో పని చేయాలి అని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజన్ సంస్థ డైరెక్టర్ వంగరీ కైలాస్ , సంస్థ జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాజు, సిబ్బంది యాదగిరి, సంజీవ్, నవనీత మొదలగు వారు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంతో బెంబేలెత్తిస్తున్న కోతులు..

### కోతుల దాడిలో ప్రైవేట్ టీచర్ స్వామిదాసుకు తీవ్ర గాయాలు..

### కోతులను అరికట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి..



తల్లాడ, అక్టోబర్ 15 (ప్రశ్నన్యూస్) : మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో కోతులు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. కోతులు గుంపులుగా కుక్కలు గుంపులుగా ఏర్పడి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అన్నారుగూడెం గ్రామానికి చెందిన బందెల స్వామిదాసు తల్లాడలోని ఓ ప్రైవేటు విద్యాసంస్థలో టీచర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. బుధవారం స్కూలుకు వెళుతున్న సమయంలో గ్రామంలో కోతులు ఒక్కసారిగా గుంపులుగా వచ్చాయి. ఈ నేపథ్యంలో స్వామిదాసు వాటిని చెదరగొడుతున్న నేపథ్యంలో కోతులన్నీ ఒక్కసారిగా మీదకు రావడంతో కింద పడిపోయాడు. దీంతో ఆయన ఎడమ చేయికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంటనే ఆయన ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్లో చేరటంతో చెయ్యి విరిగిందని, రాడ్లు వేయాలని వైద్యులు తెలిపారు. ప్రైవేట్ టీచర్ గా విధులు నిర్వహిస్తూ కుటుంబానికి ఆసరాగా ఉన్న ఆయనను కోతులు ఆర్థిక పరిస్థితుల్లో ఇరకాటంలో పడేస్తున్నాయి. గ్రామంలో విపరీతంగా ఉన్న కోతుల బెడదను కుక్కల బెడదను నిర్మూలించాలని కుక్కలు గుంపులుగా రాత్రి వేళల్లో గ్రామ వాహనదారులకు బాటసారులకు ప్రమాదాలకు గురి చేస్తున్నాయి. ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై రూరల్ పోలీసుల ఉక్కుపాదం

### వల్లంపహాడ్ వాగు వద్దఅక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్%-%ట్రైలర్ స్వాధీనం - కేసు నమోదు

### కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : ఏ. నిరంజన్ రెడ్డి



కరీంనగర్ (ప్రశ్న న్యూస్)కరీంనగర్ రూరల్ పోలీసులు అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపారు. బుధవారం వల్లంపహాడ్ గ్రామానికి చెందిన సంకూరి శ్రవణ్ అనే వ్యక్తి మానేరు పరీవాహక ప్రాంతమైన వల్లంపహాడ్ వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తన ట్రాక్టర్%-%ట్రైలర్‌లో రవాణా చేస్తుండగా,కరీంనగర్ రూరల్ పోలీసులు వల్లంపహాడ్ శివారులోని హరిహర ఫంక్షన్ హాల్ వద్ద పట్టుకున్నారు. పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని, నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపారు. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ "ఇసుక అక్రమ రవాణాపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, గతంలో కూడా ఇలాంటి నేరం చేసి మరలా పట్టుబడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని, ట్రాక్టర్లను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేస్తాం" అని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు రామచంద్రపురం విద్యార్థి ఎంపిక..!!



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గుండెపుడి ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గడిగే సాత్విక్ జిల్లాస్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచారు. దీంతో సంగారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ పోటీలకు ఎంపికయ్యాడు. సదరు విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

# రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలను కాపాడటానికి, పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) బుధవారం కలెక్టరేట్‌లో ని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు.

ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే మీద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నచోట్ల ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు.

రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా పెద్దగా ఉన్న చెట్లను తొలగించాలన్నారు. పెద్ద చెట్ల వలన లైటింగ్ కనిపించకుండా ఉంటుందన్నారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.

జిల్లా %బాజూ% శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్పాట్స్ ని గుర్తించాలన్నారు. రోడ్డులు సరిగా లేని చోట్ల, వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే చోట సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పీఠానికి బీసీ బలం - రేసులో సంఘ స్వామి యాదవ్

- బీసీ వర్గం నుంచి సంఘ స్వామి యాదవ్ హాట్ టాపిక్
- పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సంఘ స్వామి యాదవ్
- క్షేత్రస్థాయిలో బలమైన నేతగా గుర్తింపు
- సమాజ సేవకుడుగా గుర్తింపు
- అధ్యక్ష పదవి తథ్యమని బీసీ వర్గాల ఆశాభావం





వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి పోటీ రోజురోజుకు ఆసక్తికరంగా మారుతోంది. ఈ రేసులో బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు సంఘ స్వామి యాదవ్ పేరే ఇప్పుడు జిల్లాలో చర్చనీయాంశమైంది. పార్టీ కష్టకాలంలోనూ వెనుకడుగు వేయకుండా అహర్నిశలు కృషి చేసిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన సంఘ స్వామి యాదవ్, క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య గట్టి పట్టు సాధించిన నాయకుడు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటారు. గతంలో ఎంపీటీసీగా పనిచేసి ప్రజల మనసు గెలుచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడకే ప్రశ్నార్థకంగా ఉన్న పరిస్థితుల్లో, తన తల్లిని కౌన్సిలర్‌గా గెలిపించడం ద్వారా స్వామి యాదవ్ పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ విజయమే ఆయనకు లి"సమర్థ వ్యూహకర్త"లి అనే పేరు తెచ్చిపెట్టింది. బుధవారం సిరిసిల్లలో రాష్ట్ర పీసీసీ పరిశీలకుడు చిట్ల సత్యనారాయణ సమక్షంలో తన నామినేషన్ పత్రాలు సమర్పించిన స్వామి యాదవ్, "పార్టీ బలోపేతమే నా లక్ష్యం, కార్యకర్తలంతా ఒక కుటుంబ సభ్యుల్లా ఉండే వాతావరణం కల్పిస్తాను" అని పేర్కొన్నారు. వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అత్యంత సన్నిహిత అనుచరుడిగా గుర్తింపు పొందిన ఆయన, జిల్లాలో పార్టీ శ్రేణుల్లో గట్టి ప్రాతిపదికను ఏర్పరచుకున్నారు. స్థానిక స్థాయిలో ఆయనకున్న ప్రభావం,పలు వర్గాల మద్దతు వల్ల, పార్టీ పగ్గాలు ఆయన చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందనే చర్చ కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. మృదు స్వభావం, సమాజ సేవపై ఆసక్తి, సమస్యలను పరిష్కరించే తీరుతో స్వామి యాదవ్ ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు. బీసీ వర్గానికి చెందిన ఈ యువ నాయకుడికి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే, కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు వస్తుందని జిల్లా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ మృతి.

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి .



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) చిన్న శంకరంపేట మండలంలోని మడూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంగుల రమేష్ బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాల మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఇఫ్కో డైరెక్టర్ యం. దేవేందర్ రెడ్డి మాడుర్ గ్రామానికి చేరుకొని గంగుల. రమేష్ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. గంగుల రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వీరితోపాటు తాజా మాజీ జెడ్పిటిసి మాధవి, మండల పార్టీ అధ్యక్షులు పట్లూరి. రాజు,మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలు,నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
గురువారం 16 అక్టోబర్2025

## పౌరుల ఆస్తి రక్షణనే మా ప్రధాన కర్తవ్యం

### కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ : నిరంజన్ రెడ్డి

### కరీంనగర్ రూరల్ పోలీసుల కృషితో మొబైల్ ఫోన్ రికవరీ - అప్పగింత




కరీంనగర్ (ప్రశ్న న్యూస్)గత సంవత్సరం,2024 నవంబర్ 22వ తేదీన పురుమల్ల రాజేష్ అనే వ్యక్తి తన రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను బొమ్మకల్ ప్రాంతంలో పోగొట్టుకొని కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితుని ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం టెక్నాలజీ) సాయంతో అన్వేషణ జరిపి,ఆ మొబైల్ ఫోన్ కర్నూల్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. అనంతరం చర్యలు తీసుకొని ఫోన్‌ను రికవరీ చేశారు.బుధవారం కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి ఆ ఫోన్‌ను యజమాని రాజేష్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, “పౌరుల ఆస్తి రక్షణే మా ప్రధాన బాధ్యత. సాంకేతికతను వినియోగించి చోరీ జరిగిన ఫోన్‌ను తిరిగి యజమానికి అందించడం పోలీస్ అధికారుల కృషి ఫలితమే. ప్రతీ పోలీస్ సిబ్బంది తాము బాధ్యతగా, వినయంతో పని చేస్తే ఈ విధమైన సత్ఫలితాలు సాధ్యమవుతాయి” అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోన్ రికవరీలో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## 18న జరిగే 'బంద్ ఫర్ జస్టిస్' రాష్ట్ర బంద్ కు వీజేపీఎస్ సంపూర్ణ మద్దతు

### మాసంపల్లి అరుణ్ కుమార్ వీజేపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



నాచారం(ప్రశ్న న్యూస్)బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు వీజేపీఎస్ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, బంద్ లో ప్రత్యక్షంగా రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొంటామని విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద ఇటీవల హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయన్నారు. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 9 షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. కేంద్రంలో అధికారంలో బీజేపీ ఉండడం వల్లనే ఈ రిజర్వేషన్లు అమలు కాని పరిస్థితి ఏర్పడిందని, బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో బీజేపీని భూస్థాపితం చేయాలని అన్నారు.

## ఖరీఫ్ ధాన్యం సేకరణ కోసం

### 421 కేంద్రాల ఏర్పాటు : కలెక్టర్ సత్యప్రసాద్




జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్) జిల్లాలో వరి పంట ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. ఖరీఫ్ వానకాలం వరి పంట ధాన్యం సేకరణ కోసం జిల్లాలో 421 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో దాదాపు 7.50 నుంచి 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు.సహకార సంఘాల ఆధ్వర్యంలో 283 ఐకెపి 137 మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.కేంద్రాల నిర్వహకులు రైతుల వివరాలు ముందుగానే తీసుకోవాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ధాన్యం సేకరణలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.అధికారులు మండలాల వారీగా సమావేశంలో ఏర్పాటు చేసి సంబంధిత నిర్వాహకులకు తగిన సూచనలు ఇవ్వాలని కోరారు.రైతుల వివరాలను పిఓఎంఎస్ లో పొందుపరిచే ప్రక్రియ పై అవగాహనా శిక్షణ ఇదివరకే ఇచ్చామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని రైతులు ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని సూచించారు.అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కనీస మద్దతు ధరల గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, ట్రైని అదనపు కలెక్టర్ కన్నం హరిణి,డిఆర్డివో రఘువరన్, డిసివో మనోజ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఆర్ టివో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 ఫలితాల్లో డిఎస్పికి ఎంపికైన వారిని అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్

### పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయము



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్)జగిత్యాల జిల్లా కు చెందిన అభ్యర్థులు ఇటీవల వెలువడిన గ్రూప్ –1 ఫలితాల్లో డిఎస్పి హోదాకు ఎంపికైన విష్ణువర్ధన్ రెడ్డి, ప్రతిభ లు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ వారిని శాలువాతో సన్మానించి అభినందించారు. “పోలీస్ సేవ ఒక మహత్తరమైన బాధ్యత అని ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడమే నిజమైన విజయమని” జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. విధి నిర్వాహణలో నిష్పక్షపాత%శీ%గా ఉంటూ క్రమశిక్షణతో, సేవాభావం తో ప్రజలకు సేవ చేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. విధుల్లో అత్యుత్తమంగా రాణించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సాపురం స్మశాన వాటిక క”నీటి”పాలు..!!

**- గుట్ట పక్కన దహన సంస్కారాలకు పేర్చిన శితిని తీసేసిన వైనం.**

**- నర్సాపురం గ్రామంలో దహన సంస్కారాలకు తలెతిన ఇబ్బందులు..**

**- డంపింగ్ యార్డ్ పరిసరాల్లో సతీమణి అత్యక్రియలు నిర్వహించిన కామ్రేడ్..**







జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 15 : గ్రామీణ ప్రాంతాల్లో దహన సంస్కారాలకు తలెత్తుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఊరూరా స్మశాన వాటికలు నిర్మించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి ఊరూరా స్మశాన వాటికలు నిర్మించింది. అయితే కొన్ని గ్రామాల్లో స్మశాన వాటికలు ప్రజలకు ఉపయోగపడుతూ సత్ఫలితాలనిస్తుండగా మరికొన్ని గ్రామాల్లో పనికిరాకుండా పోతున్నాయి. కోట్లాది రూపాయల ప్రజాధనం అధికారుల పర్యవేక్షణ లోపంతో మట్టి పాలవుతున్నాయి. ఈ పథకం అద్భుతమైనదే. అయినా నిర్మాణ క్రమంలో అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా తయారైందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పక్కగా వాగులో స్మశాన వాటిక కడితే కొట్టుకుపోతుందని తెలిసినా మరి కట్టారు. లక్షల రూపాయలతో నిర్మించిన స్మశాన వాటికకు ఆదిలోనే హంస పాదు ఎదురైంది. రూ.15 లక్షల నిధులు నీళ్ల పాలయ్యాయి. ప్రజాధనాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి గంగలో కలిపిన ఘటన ఇది. మనిషి జీవితంలో ఆఖరి మజిలీకి చేసిన నిర్మాణంలో కూడా నాణ్యత లోపించడం అధికారుల పనితీరుకు, పర్యవేక్షణకు అద్దం పడుతుంది. హడావుడి పనులతో ఇష్టానుసారంగా స్మశాన వాటిక నిర్మించి చేతులు దులుపుకున్నారు. భద్రాద్రి జిల్లా జూలూరుపాడు మండలం పడమటి నర్సాపురం గ్రామంలో సుమారు 600 లకు పైగా జనాభా నివాసం ఉంటున్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇక్కడి గ్రామస్థులు ఎవరైనా చనిపోతే దహన సంస్కారాలు జరపడం కోసం స్మశాన వాటిక నర్సాపురం గ్రామంలోని చెరువు (గోపాలకుంట)లో కట్టారు. భారీ వర్షాలకు నీట మునుగుతుందని తెలిసినా అధికారులు ఇక్కడ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. లక్షలాది రూపాయలను లక్షణంగా చెరువు పాలు చేశారు. ఈ స్మశాన వాటిక చూసిన ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.

**–నరసాపురం గ్రామస్తుడు ఇంగలపూడి శ్రీనివాసరావు ఆవేదన.!**

నేను అనగా ఇంగలపూడి శ్రీనివాసరావు గత 16 సంవత్సరాల సిపిఐ పార్టీ నాయకుడిగా వ్యవహరిస్తున్నాను సీనియర్ నాయకులుగా నాకు ఈ రోజు జరిగిన అవమానం ఏంటంటే. సోమవారం నా సతీమణి చనిపోయింది తన పార్దేవదేహాన్ని ఖననం చేయటానికి కనీసం ఒక స్థలం అనేది లేక చాలా ఇబ్బందులు పడ్డాను ఒక కామ్రేడ్ గా ఉండి కూడా చాలా ఇబ్బందులు పడ్డాను స్మశాన వాటికకి వెళ్దామంటే మోకాళ్ళ లోతు బురద నీట మునిగిన స్మశాన వాటి, అలాగని మన గ్రామ గుట్ట పక్కన అంత్యక్రియలు చేయడానికి ఒక ప్రదేశాన్ని ఎంచుకుంటే (వీడియోలో చూశారు) పేర్చిన స్థితిని కూడా తీసేశారు ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఎవరికి రాకూడదు అని కోరుకుంటున్నాను లాల్ సలాం.

**– నరసాపురం గ్రామస్తుల బాధలు వర్ణనాతీతం..!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలోని పడమటి నరసాపురం గ్రామస్తులు శ్మశానానికి వెళ్లేందుకు సరైన దారి లేకపోవడంతో గ్రామస్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం. నరసాపురం గ్రామానికి చెందిన ఇంగలపూడి శ్రీనివాసరావు సతీమణి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నరసాపురం గ్రామ (గోపాల కుంట) లో నిర్మించిన శ్మశానవాటిక నీట మునిగిపోయింది, వెళ్లడానికి మరో మార్గం లేక గ్రామస్తులు వెనుదిరిగారు. వర్షాలు కురిసిన సమయంలో ఎవరైనా మృతి చెందితే, వారికి చివరి కార్యక్రమాలు నిర్వహించేందుకు నానాయాతన పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి శ్మశానానికి వెళ్లేందుకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటుకున్నారు

# ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకున్న వేములకొండ సోమశేఖర్

### రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)లీడ్ ఇండియా 20 25, ఉత్తమ అధ్యాపక అవార్డు ప్రధాన ఉత్సవం ఈరోజు సాయంత్రం రవీంద్ర భారతి లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జి ష్ణుదేవ్ వర్మ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ ప్రకృతితో మమేకమవుతూ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, దేశ రక్షణ దేశ భవిష్యత్తు కొరకు ప్రతి ఒక్క విద్యార్థి పాటుపడే విధంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది.లీడ్ ఇండియా 20 25 తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు ప్రధాన ఉత్సవం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జి ష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా విజ్ఞాన్ జ్యోతి గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ వేములకొండ సోమశేఖర్ గౌడ్ కు అవార్డు బహుకరించి, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా నిర్వాహకులు, సుదర్శన్ ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# 720 గజాల పట్టా భూమి మాది: పరుశురాం యాదవ్

### సర్వే నంబర్ 106, 107 పార్కు స్థలం కాదు

### కొంతమంది స్థానికులు కావాలని ఇలా కుట్ర చేయడం సరికాదు

### రోడ్డుకు స్థలం ఇవ్వడానికి మేమే భూమిని కూడా కేటాయించాము



నాచారం (ప్రశ్న న్యూస్)ఉప్పల్ నియోజకవర్గంలోని నాచారం డివిజన్ లో వెస్లీ స్కూలు వద్ద ఉన్న సర్వే నంబర్ 106, 107 లో వివాదంగా మారిన 720 గజాల ప్లాటుపై యజమానులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అనుమతులతోనే నిర్మాణం చేపట్టామని మీడియా సమావేశంలో వెల్లడించారు. కొంతమంది కుట్రపూరితంగా తమపై దుష్ప్రచారం చేస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాప్రా సర్కిల్ లోని నాచారం వెస్లీ స్కూల్ వద్ద నున్న సర్వే నెంబర్ 106, 107 లో ఉన్న 720 గజాల స్థలం గతంలో తన తండ్రి అయినా ముత్యాలు యాదవ్ వద్ద నుండే సంక్రమించిందని అన్నపూర్ణ కాలనీ లేఔట్ చేసినప్పుడు పార్క్ ల కోసం ప్రత్యేకంగా స్థలం కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్మిస్తున్న స్థలం 720 గజాలు కేవలం తన స్వంత ప్లాట్ అని భూ యజమాని పరశురామ్ యాదవ్ ఆధారాలతో సహా సమావేశంలో వెల్లడించారు. గతంలో ఉన్న లేఔట్ లో తమదే స్థలం అని చూపిస్తుందని, కొంతమంది కక్షపూరితంగా దురుద్దేశంతో కల్పిత పత్రాలతో అధికారులను పాత్రికేయులను తప్పుదారి పట్టిస్తూ,మానసికంగా వేధిస్తున్నారని ఆయన తెలిపారు. కొంతమంది స్థానిక నాయకులు కుట్రపూరితంగా డబ్బుకు ఆశపడి మున్సిపల్ అధికారులకు తప్పుడు పత్రాలతో స్థానికంగా పార్క్ స్థలం లో నిర్మాణం చేస్తున్నరంటు అలజడి సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ పక్క ప్లాట్ సర్వేనెంబర్ 106, 104 ఉందని వాస్తవానికి 140 గజాల స్థలము కాగా రోడ్డు కోసం తమ భూమిని కేటాయిస్తే ఆమె రోడ్డు కోసం వదిలిన స్థలమును తాము ఇచ్చిన స్థలమును రెండిటిని కబ్జా చేసి దాదాపు 95 గజాల వరకు అధికంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆమె రోడ్డు స్థలము కబ్జా చేయడం వల్లే స్థానికులు తప్పుగా అర్థం చేసుకోవడం జరుగుతుందని కోర్టులో పూర్తి ఆధారాలతో ఆమె కబ్జా చేసిన రోడ్డు కూడా చూపించి వెంటనే రోడ్డును ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇదేవిధంగా స్థానికులకు ఈ స్థలం పై ఎలాంటి అనుమానాలు వద్దని ఏమైనా వివరాలు కావాలంటే తమను సంప్రదిస్తే పూర్తి ఆధారాలతో ఉన్న పత్రాలు ఈయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొంతమంది ప్రజాప్రతినిధుల పేరును ఉపయోగిస్తున్నారని ప్రచారం చేస్తున్నారని ఇందులో ఎలాంటి రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల అండదండలు లేవని పేర్కొన్నారు. మాకు పూర్వికుల నుండి వచ్చిన స్థలం కాబట్టి జిహెచ్ఎంసి పరిధిలో అన్ని విధాల అనుమతులు తీసుకొని నిర్మాణ పనులు చేపట్టామని అధికారులు ఇచ్చిన నోటీసులకు నిఖితపూర్వకంగా సమాధానం కూడా ఇచ్చామన్నారు. కొంతమంది కావాలని ఇలా చేయడం సరికాదని ఈ సందర్భంగా వారు కోరారు.

# నాణ్యమైన పంప్స్ తక్కువ ధరలో రైతుకు అందించడమే రాశి కంపెనీ ముఖ్య ఉద్దేశం: చైర్మెన్ కృష్ణ

కాప్రా (ప్రశ్నన్యూస్ )చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్ 2లో నూతనంగా ఏర్పాటు చేసిన రాశి పంప్స్ పరిశ్రమను ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ జే.పూర్ణచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాశి పంప్స్ చైర్మన్ కృష్ణ ఎలిశాల మాట్లాడుతూ రాశి పంప్స్ వినియోగదారుల కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నాణ్యమైన మోటార్లను అందిస్తున్నామని, అన్ని మోటార్లలో కాపర్ వైర్లను ఉపయోగిస్తున్నామని తెలిపారు. అన్ని మోడళ్లను ఐఎస్ఐ మార్కుతో అందిస్తున్నామన్నారు. రాశి పంప్స్, పైప్స్, కేబుల్స్ అన్నీ ఒకే బ్రాండు పేరుతో అందించేందుకు 30 ఏళ్లుగా ఎంతో శ్రమించానని తెలిపారు. అందరికీ అందుబాటు ధరలలో ఉన్నాయన్నారు. రైతులకు వారు వెచ్చించిన డబ్బుకు సరిపడా న్యాయం చేస్తున్నామని తెలిపారు. జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ రాశి పంప్స్ పరిశ్రమ ప్రారంభోత్సవానికి రావడం



చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో మందికి ఉపాధి కల్పించడం, రైతులకు మేలు చేసే రాశి పంప్స్ ను అందించడం, కృష్ణ గారు ఇంత స్థాయికి రావడం గొప్ప విషయమని అభినందించారు. వారు మరింత దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ డీజీపీ పూర్ణచందర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి వస్తున్న తొలి మోటార్ పంప్స్ రాశి పంప్స్ మాత్రమేనని ఇది గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా రాశి పంప్స్ అధినేత కృష్ణను అభినందిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు. సాధారణ కుటుంబం నుండి వచ్చి మంచి పంప్స్ కంపెనీని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. రాశి పంప్స్ అనతికాలంలోనే ప్రజల్లోకి వెళ్లి విజయవంతం అవుతుందని తెలిపారు. తెలంగాణలో వ్యాపారంలో మార్వాడీలు పైచేయి అంటున్నారని అలా కాకుండా మనం అందరం కూడా వ్యాపారాలు చేసి పైకి రావాలని కోరారు. రాశి పంప్స్ మరింత అభివృద్ధి సాధించి ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
గురువారం 16 అక్టోబర్2025

# సాయిబాబా యోగశక్తి మహిమ




భక్తులను సంరక్షించ డంలో శ్రీ సాయిది ఒక విభిన్న మైన పద్ధతి. భక్తులు తన వద్ద కు రోగాలతో బాధపడుతూ వచ్చి తగ్గించమని ప్రార్ధించి నప్పుడు విభిన్నమైన పద్ధతు లలో సాయి వారికి చికిత్స చేసేవారు. కొంతమందికి ఊ దీ, తీర్ధ ప్రసాదాలను ఇవ్వ డం, మరికొంత మందికి తలపై చేయి పెట్టి లేదా రోగగ్ర స్తమైన శరీరపు భాగాన్ని తాక డం ద్వారా ఇంకొంతమందికి కలలో కనిపించి తీసుకోవల్సి న మందు తెలుపడం, కొందరి కి అపథ్యమైన ఆహారం స్వీకరించమనడం, ఇలా వివిధ రకాలుగా చికిత్స చే సి ఎన్నో ప్రాణాంతకమైన వ్యాధుల నుండి తమ భక్తులను శ్రీ సాయి రక్షించా రు. ప్రమాదకరమైన క్షయ రోగంతో బాధపడుతున్న భక్త భీమాజీ కి సాయి కలలో అతను బాధలు పడే టట్లు చేసి అతని రోగాన్ని తగ్గించారు. కలలో నరక యాతన అనుభవించిన తర్వాత జాగృత్ వ్యవస్థ లోనికి వచ్చాక అతని క్షయ రోగం మాయమైపో యింది. మరొక సందర్భంలో శిరిడీలో నివశిస్తుండ గా కాకా దీక్షిత్‌కు తీవ్రంగా జ్వరం వచ్చింది. లేవ లేకున్నాననీ, తనకు మందు ఇప్పించమని అతను శ్యామా ద్వారా శ్రీ సాయికి కబురు చేసాడు. సాయి కోపంతో "ప్రతీవారు కోరికలతో నా దగ్గరకు వచ్చే వారే! నేనేమీ వైద్యుడను కాను. అతనిని ఇంటికి వెళ్ళి పోమని చెప్పు" అని అన్నారు. "సాయీ కాకా మిమ్మ ల్నే నమ్ముకున్నాడు. ఇంత తీవ్రమైన జ్వరంతో అత నింటికి ఎలా వెళ్ళగలడు? దయచేసి అతని బాధను తగ్గించండి!" అని శ్యామా సాయిని వేడుకున్నాడు. అయినా సాయి మనసు మారలేదు. బొంబాయికి తిరిగెళ్లడానికి తనవద్ద శెలవు తీసుకోడానికి వచ్చిన దీక్షిత్‌తో సాయి "తక్షణమే ఇంటికి పో! ఎలా వచ్చిన జ్వరం అలానే పోతుంది. సీమ బాదం పప్పు, పిస్తా కలిపిన పాయసం శుభ్రంగా తిని తిరుగు. పడుకోకు" అని అన్నారు. శ్యామాను తోడు గా దీక్షిత్‌తో పంపించారు సాయి. బొంబాయి చేరేసరికి దీక్షిత్ వళ్ళు తీవ్రమైన జ్వరం తో కాలిపోతోంది. కుటుంబ సభ్యులందరూ ఆందోళన పడ్డారు. డాక్టర్లు మందులు ఇవ్వజూసారు కాని వాటిని దీక్షి త్ సున్నితంగా తిరస్కరించా డు. ఈ భౌతిక ప్రపంచంలోని డాక్టర్ల కంటే ఈ సృష్టి, స్థితి లయకారుడైన సాయిపైనే దీక్షి త్‌కు గురి. ఏ మందులు వేసు కోకుండా, సాయి చెప్పిన అప థ్యమైన ఆహారం తింటూ దీక్షి త్ హాయిగా వున్నాడు. జ్వరం దానంతట అదేపో యింది. శారీ రక రోగమే కాక అజ్ఞానమమే మానసిక రోగం కూడా తొలగాలి అందుకే బాధలను ఓర్చు కోవాలని (సబూరి) ఈ లీల ద్వారా మనకు తెలియ జేసారు. ఎటువంటి వ్యాధులు సంభవించినా సాయి సన్నిధిని శరణు వేడితే ఆ సద్గురువు అనుగ్రచహం వలన వాటంతట అవే మటుమాయమౌతాయి. మరొక సందర్భంలో సాయి భక్తుడైన రఘువీర పురందరే శిరిడీ యాత్రకు బయలుదేరినప్పుడు అ తని కుమారుడికి తీవ్రంగా జ్వరం వచ్చింది. అందు కనే అతని భార్య ప్రయాణం మానుకుంది. పురంద రే తల్లి ఆమెకు తోడుగా వుండిపోతానని అంది కాని ఆ అవసరం లేదని పురందరే ఆవిడను తనతో శిరిడీకి తీసుకువెళ్లాడు. అదే రోజు రాత్రి పురందరే భార్యకు శ్రీ సాయి కలలో కనిపించి, ఆమె కుమారుడి నుదిట ఊదీ పెట్టి ఆశీర్వదించి అంతర్ధానమయ్యారు. కల చెదిరి చూసేసరికి ఎవ్వరూ కనిపించలేదు. ఆ క్షణం నుండే ఆ బిడ్డకు జ్వరం తగ్గిపోయింది. ఏ మందుల అవసరం లేకుండానే క్షణాలలో తన బిడ్డ అనారోగ్యా న్ని తగ్గించిన శ్రీ సాయిబాబా భక్తవత్సలతకు, అపూ ర్వమైన యోగశక్తికి ఆ తల్లి మనస్సులోనే శత కోటి వందనాలు అర్పించింది.

# కలలో కైలాసనాథుడు కనిపిస్తే అదృష్టం కలిసొస్తుందా లేదా కష్టాలు పెరుగుతాయా?



మీకు వచ్చే కలల్లో అకస్మాత్తుగా శివ లింగాన్ని దర్శించుకున్నట్టు, శివ లింగానికి పూజ చేస్తున్నట్టు కనిపిస్తే.. ఆశ్చర్యకరమైన ఫలితాలొస్తాయి. అయితే కలలో శివ లింగం కనిపించినప్పుడు ఏం జరుగుతుంది.. దాని అర్థం ఏంటి.. శుభమా లేదా అశుభానికి సంకేతాలా.. ఇప్పుడే చూసెయ్యండి... మనలో ప్రతి ఒక్కరికీ నిద్రలోకి జారుకున్న వెంటనే కలలొస్తుంటాయి. కొందరికీ అద్భుతమైన కలలొస్తే.. మరికొందరికి పీడ కలలు వస్తుంటాయి. ఇలా వచ్చినప్పుడు నిద్ర మత్తులో నుంచి సడన్ లేస్తూ ఉంటాం. అలాంటివి నిజ జీవితంలో జరగకూడదని, దేవుడిని ప్రార్థిస్తు ఉంటారు చాలా మంది. అయితే స్వప్నశాస్త్రంలో మనకొచ్చే కలలు, వాటికి సంబంధించిన అర్థాలేంటో పూర్తిగా వివరించబడింది.

ఈ నేపథ్యంలో స్వప్నశాస్త్రం ప్రకారం, కలలో శివయ్యను చూడటం వల్ల మీ జీవితంలో పురోగతి లభిస్తుంది. అంతేకాదు మీ కోరికలు నెరవేరేందుకు శుభ సంకేతాలొస్తాయి. అంతేకాదు మీ జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ సులభంగా తొలగిపోతాయి. అయితే కలలో ఎలాంటి శివ లింగాన్ని చూస్తే, ఎలాంటి ఫలితాలొస్తాయి.. కైలాసనాథుడు కలలో వివిధ రూపాలలో దర్శనమిస్తే.. వాటి అర్థాలేంటనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**శివ లింగానికి పూజ చేస్తున్నట్లు..**

స్వప్నశాస్త్రం ప్రకారం, మీకు వచ్చే కలల్లో ఈశ్వరుడి విగ్రహం లేదా శివ లింగాన్ని చూడటం వల్ల శుభప్రదమైన ఫలితాలొస్తాయి. శివయ్యను కలలో ఏ రూపంలో చూసినా మీ జీవితంలో అద్భుతమైన మార్పులొస్తాయని నమ్ముతారు. శివ లింగానికి జలాభిషేకం చేయడం లేదా కలలో శివుడిని పూజిస్తున్నట్లు కనిపిస్తే.. త్వరలో మీరు ఏదైనా ముఖ్యమైన పనుల్లో శుభ ఫలితాలను పొందుతారు.

**కలలో శివయ్య శరీరం కనిపిస్తే..**

మీకొచ్చే కలల్లో మహాదేవుని శరీరం కనిపిస్తే, అది చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. మీ వ్యక్తిగత జీవితంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పనులు జరగనున్నాయని నమ్ముతారు. అంతేకాదు మీరు చేపట్టే ప్రతి ప్రయత్నంలోనూ విజయం సాధిస్తారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహం మీపై ఎల్లప్పుడూ ఉంటుంది.

**కలలో శివుడిని పూజ చేస్తున్నట్టు కనిపిస్తే..**

మీ కలలో శివ లింగాన్ని పూజించడాన్ని మీరు చూసినట్లయితే, మీ జీవితంలో అన్ని రకాల అడ్డంకులన్నీ తొలగిపోతాయని, త్వరలో మీకు మంచి రోజులు రాబోతున్నాయని అర్థం. అంతేకాదుమీ కోరికలన్నీ త్వరలో నెరవేరే అవకాశం ఉంది. కలలో శివ లింగానికి పాలాభిషేకం చేస్తున్నట్లు కనిపిస్తే.. మీకు శివయ్య అనుగ్రహం లభించిందని అర్థం.

# వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం



వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. దీన్ని మొదట్లో లేములవాడ, లేంబాల వాటిక అనే పేర్లతోనూ పిలిచేవారని ఇక్కడున్న శాసనాల ద్వారా తెలుస్తోంది. రాజన్న అని నోరారా పిలుచుకునే ఈ రాజరాజేశ్వరస్వామి.. ఎంతో మహిమగల దేవుడని భక్తుల విశ్వాసం.క్షేత్రచరిత్ర/స్థలపురాణం: మాళవ ప్రభువ్కెన రాజరాజ నరేంద్రుడు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు పౌరాణిక ఆధారాలు చెబుతున్నాయి. వేములవాడను చాళుక్యులు రాజధానిగా చేసుకొని పాలించినట్లు చరిత్రలో ఉంది. చాళుక్య రాజులలో మొదటి రాజు వినయాదిత్య యుద్ధమల్లుడు, అతని కుమారుడు అరికేసరి, ఆ తర్వాత రెండో యుద్ధమల్లుడు వేములవాడ కేంద్రంగా రాజ్యాన్ని పాలించారు. చాళుక్య రాజుల్లో చివరివాడు.. భద్రదేవుడి కుమారుడ్కెన మూడో అరికేసరి అని దేవస్థానంలో ఉన్న శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది. ఆలయ ప్రత్యేకత: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ధర్మగుండంలో పుణ్యస్నానం చేసి కోడెమొక్కు చెల్లించడం ఈ ఆలయ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఆ తర్వాతే భక్తులు స్వామిని దర్శించుకొని ప్రధాన పూజలైన కల్యాణం, అభిషేకం, అన్నపూజ, కుంకుమ పూజ, ఆకుల పూజ, పల్లకిసేవల వంటి కార్యక్రమాల్లో పాల్గొంటారు. భక్తుల్లో చాలామంది స్వామివారికి తమ తలనీలాలు సమర్పించి తమ ఎత్తు బంగారాన్ని(బెల్లం) స్వామికి మొక్కుగా చెల్లించి.. ఆపై దాన్ని స్వామి ప్రసాదంగా పంపిణీ చేస్తారు. ప్రతినెలా దాదాపు 10లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకొంటారని అంచనా.

ప్రధాన వేడుకలు: ఆలయంలో ఏటా మహాశివరాత్రి సందర్భంగా మూడురోజులపాటు వ్కెభవంగా జాతర నిర్వహిస్తారు. సుమారు 5-6 లక్షల మంది భక్తులు స్వామిని దర్శించుకుంటారు. ఆపై శ్రీరామనవమి సందర్భంగా జరిగే శివ కల్యాణోత్సవాలు ఈ క్షేత్రం ప్రత్యేకతల్లో ఒకటిగా చెప్పుకోవచ్చు. పదివేలమంది హిజ్రాలు, 25 వేల మంది శివపార్వతులు శ్రీరామనవమి రోజున శివుడిని పెళ్లాడతారు. అలాగే.. త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు, ముక్కోటి ఏకాదశి, దసరా నవరాత్రోత్సవాలూ ఇక్కడ విశేషంగా నిర్వహిస్తారు. మాస శివరాత్రి, ఏకాదశి రోజున స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మహాశివరాత్రి రోజున స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశిపూజ, మహాలింగార్చన చేస్తారు. ఇందులో పాల్గొనే దంపతులతో పాటు కుటుంబసభ్యులను అనుమతిస్తారు. కల్యాణపూజలో పాల్గొన్న భక్తులకు 20లడ్డూలు, భోజన వసతి కల్పిస్తారు.

ఆలయాన్ని ఉదయం 4 గంటలకు తెరిచి రాత్రి 10.20 గంటలకు పవళింపుసేవ అనంతరం మూసివేస్తారు.

ధర్మదర్శనం ఉచితం, ప్రత్యేక దర్శనం రూ. 20, ప్రత్యేక ప్రవేశదర్శనం రూ. 100

సాధారణ దర్శనం: ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రాత్రి 7.30 నుంచి 8.30 వరకు

ప్రత్యేక దర్శనం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7.30 వరకు. ఒక టికెట్‌పై నలుగురిని మాత్రమే అనుమతిస్తారు.

ప్రత్యేక దర్శనం టికెట్లకు పరిమితి లేదు.

దర్శ సమయాల్లో ఎలాంటి విరామం లేదు.

ప్రత్యేక దర్శనం టికెట్ల వివరాలు: ప్రత్యేక దర్శనం రూ. 20, త్వరిత దర్శనం రూ. 100

ఆలయప్రాంగణంలోని ఉప ఆలయాలు

, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలా త్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం.

ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు లేవు. అన్ని చోట్లా ఉచిత దర్శనమే.

ఆర్జిత సేవలు.. ప్రధానపూజలు

ఆలయంలో.. తెల్లవారుజామున 4.35 గంటల నుంచి 5 గంటల వరకూ ఉచిత సర్వదర్శనం.

ధర్మదర్శనం, అభిషేకం ఉదయం 6.15 నుంచి 11.30 వరకు ఉచితంగా ఉంటుంది.

అన్నపూజ మధ్యాహ్నం 12.15 నుంచి 2 గంటల వరకు.. టికెట్ ధర రూ. 200, రూ. 600.

బిల్వార్చన, శివార్చన మధ్యాహ్నం 2.30 నుంచి 6 వరకు, టికెట్ ధర రూ.600.

ఆకుపూజ రూ. 150, మహాపూజ రూ. 100, పల్లకిసేవ రూ. 200, పెద్దసేవలు రూ. 350.

నిత్యకల్యాణం ఉదయం 10.30 నుంచి 12.30 వరకు.. టికెట్ ధర రూ. 1000.

అన్నపూజల నివేదన: ఉదయం 11.40 నుంచి మధ్యాహ్నం 12.10 వరకు.. టికెట్ ధర రూ. 200

శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకు, టికెట్ ధర రూ. 350

కుంకుమపూజ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు, టికెట్ ధర రూ. 150

మహాలింగార్చన సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30 వరకు... టికెట్ ధర రూ. 1000

గండదీపార్చన ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర రూ. 5

కోడెమొక్కులు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు.. టికెట్ ధర సాధారణం రూ. 100, ప్రత్యేకం రూ. 200

ఆలయంలో పూజలకు ఆన్‌లైన్ సౌకర్యం లేదు.

ఆలయ ప్రాంగణంలోని ఉప ఆలయాలైన రామాలయం, అనంతపద్మనాభస్వామి ఆలయం, బాలత్రిపురసుందరీదేవి ఆలయం, మహిషాసురమర్ధిని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు లేవు. దేవతామూర్తుల పూజలు, టికెట్లు, పల్లకిసేవలు, పెద్దసేవలు, కల్యాణాలు

ఆలయంలో నిర్వహించే పూజలు నిర్వహించే సమయాలు

మధ్యాహ్న పూజ ప్రదోషకాల పూజ నిశికాల పూజఆలయంలో ఇతర పూజలు మాస శివరాత్రికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహాలింగార్చన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రదోశపూజ పునర్వసు నక్షత్రం రోజున మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం, ఉప ఆలయాల్లో సదస్యం రేవతి నక్షత్రం సందర్భంగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఉపాలయంలో సదస్యంప్రత్యేక రోజులు.. విశిష్ట పూజల

# హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎన్ని ప్రయోజనాలో తెలుసా...



హిందూ మత విశ్వాసాల ప్రకారం, హనుమంతుడిని కలియుగ ప్రత్యక్ష దైవంగా పరిగణిస్తారు. ఆంజనేయుడి దర్శనంతో తమ జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు. 2023 హిందూ పురాణాల ప్రకారం, ఆంజనేయ స్వామికి ఎంతో విశిష్టత ఉంది. చిరంజీవి అయిన మారుతీ నేటికీ భూమి తిరుగుతున్నాడని చాలా మంది నమ్మకం. ఆంజనేయుడిని ఆరాధించడం వల్ల ఇంట్లో సంతోషం, ఆనందం, సంపద, సానుకూల శక్తి పెరుగుతాయని నమ్ముతారు. ఇదిలా ఉండగా.. శ్రీరాముడికి భక్తుడైన ఆంజనేయ స్వామిని ప్రసన్నం చేసుకుంటే శ్రీరాముని ప్రత్యేక అనుగ్రహం లభిస్తుంది. అంతేకాదు హనుమాన్ చాలీసా పఠించడం వల్ల మన జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుంది. ఈ నేపథ్యంలో హనుమాన్ జయంతి రోజున హనుమంతుడిని పూజించి.. హనుమాన్ చాలీసా పఠించడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం... హనుమంతుడు శ్రీరామునికి గొప్ప భక్తుడు. హనుమ భక్తికి మెచ్చి శ్రీరాముడు ప్రసన్నుడయ్యేవాడని పురాణాల్లో వివరించబడింది. ఎక్కడై శ్రీరామ కీర్తనలు, రామ కథలు, రాముని పాటలు వస్తాయో.. అక్కడ ఆంజనేయస్వామి ఏదో ఒక రూపంలో వస్తారని, భక్తుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారని చాలా మంది నమ్ముతారు. అలాగే మంగళవారం నాడు రావి ఆకులపై బెల్లం నూనెతో కలిపిన మిశ్రమాన్ని తీసుకుని, ఆ ఆకులపై రాముని పేరు రాసి ఆంజనేయుడికి నైవేద్యంగా పెడితే కష్టాల నుంచి విముక్తి లభిస్తుంది.

వాస్తు ప్రకారం, ఇంట్లో హనుమాన్ ఫోటో పెట్టాలనుకుంటే.. ఈ విషయాలు గుర్తుంచుకోండి...!

దుష్ట శక్తుల ప్రభావం తొలగిపోయేందుకు..

జయ హనుమాన జ్ఞానగుణసాగర
జయ కపీశ తిహుం లోక ఉజాగర..
రామదూత అతులితబలధామ
అంజనీ పుత్ర పవనసుతనామా..


ఈ శ్లోకాన్ని హనుమాన్ జయంతి రోజున ఒక్కసారి పఠిస్తే చాలు దుష్ట శక్తుల నుంచి విముక్తి లభిస్తుందని.. అంతేకాదు కొండంత ధైర్యం వస్తుందని పండితులు చెబుతారు. ఈ శ్లోకాలన్నీ పరమ పవిత్రమైన హనుమాన్ చాలీసాలో ఉన్నాయి.

**మంగళ, శనివారాల్లో..**

ఆంజనేయ స్వామికి సింధూరం అంటే ఎంతో ఇష్టం. తనకు ఎంతో ప్రీతికరమైన మంగళవారం, శనివారాల్లో పచ్చిమిర్చి సమర్పించడం వల్ల శు భప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాకుండా, హనుమంతునికి శనగలను సమర్పించడం ద్వారా అన్ని రకాల ప్రతికూల శక్తుల నుంచి విముక్తి లభిస్తుంది. హనుమాన్ చాలీసాను ప్రతిరోజూ పఠించడం వల్ల వ్యక్తి జీవితంలోని కష్టాలన్నీ తొలగిపోతాయని, వారి జీవితంలో ఎలాంటి సమస్యా ఉండదని చాలా మంది నమ్ముతారు.

హనుమాన్ చాలీసా పఠించే వ్యక్తికి బలం, తెలివి, మేధస్సు పెరుగుతుంది.. అదే విధంగా అన్ని రకాల దుఃఖాలన్నీ దూరమవుతాయి. హనుమంతుడిని సానుకూలతకు చిహ్నంగా పరిగణిస్తారు. వాయుపుత్రుడైన హనుమంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల అన్ని రకాల వ్యాధుల నుంచి విముక్తి లభిస్తుందని, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని, ఆంజనేయుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని చాలా మంది నమ్ముతారు.

# గరుడ పురాణంలో దానధర్మాల విశేషాలు..



హిందూ మతంతో పాటు ఏ మతంలో అయినా దాన ధర్మాలు చేయడం చేయడం అనేది ఒక పుణ్య కార్యంగా పరిగణించబడుతుంది. ఎవరైతే తమ సామర్థ్యం మేరకు నిరుపేదలకు, నిస్సహాయులకు దానధర్మాలు చేస్తారో.. వారికి మరణానంతరం కూడా ఎంతో పుణ్య ఫలం లభిస్తుందని గరుడ పురాణంలో వివరించబడింది. ఈ సందర్భంగా గరుడ పురాణం ప్రకారం, దానధర్మాల ప్రాముఖ్యత ఏమిటి, గరుడ పురాణం ప్రకారం ఎవరికి దానం చేయాలి.. దాన ధర్మాలు చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలగనున్నాయనే ఆసక్తికరమైన విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం...

దానధర్మాలు చేయడం వల్ల పుణ్యఫలాలు పెరుగుతాయని, ఈ జన్మలోనే కాకుండా వచ్చే జన్మలోనూ మంచి ఫలాలు వస్తాయని నమ్ముతారు. గరుడ పురాణంలోని ఆచార కాండలో, నీతిసార అధ్యాయంలో, సంతోషకరమైన, సంపన్నమైన జీవితం కోసం ఏమి చేయాలనే వివరాలు ప్రస్తావించబడ్డాయి. అందులో ముఖ్యమైన విషయం దానధర్మాలు. వీటిని ఎవరైతే తమ జీవితంలో అలవర్చుకుంటారో వారికి ధనానికి అస్సలు లోటుండదని గరుడ పురాణంలో వివరించబడింది.

దానధర్మాల ప్రాముఖ్యత..

గరుడ పురాణం ప్రకారం, పేదవారు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకూడు. పేదవారిగా ఉన్నప్పుడు దానం చేయడం వల్ల మరింత పేదలుగా మారొచ్చు. కాబట్టి పేరు ప్రతిష్టల కోసం దానధర్మాలు చేయడం మానుకోండి. అయితే ఎవరు దానం చేయాలంటే.. ఒక వ్యక్తి తాను సంపాదించిన సొమ్ము లేదా ఆస్తిలో పదో వంతు అంటే పది శాతం వరకు దానం చేయాలని శాస్త్రాల్లో వివరించబడింది. ఎవరికైతే అవసరం ఉంటుందో వారికే దానం చేయాలి. అప్పుడే మీరు చేసిన దానానికి తగిన ఫలితాలు లభిస్తాయి.

డబ్బులు ఎక్కువగా ఉండే వారు..

ఎవరి దగ్గర అయితే ఎక్కువ డబ్బులు ఉంటాయో వారు కచ్చితంగా పేదలకు సహాయం చేయాలి. దీని వల్ల మీకు ప్రయోజనం చేకూరుతుంది. అలాగే తల్లిదండ్రులు తమ బిడ్డలకు ఎల్లప్పుడూ మంచి మర్యాదల గురించి నేర్పించి, వారిని సంస్కారవంతులుగా తయారు చేయాలి. ఇలా చేయని వారి తల్లిదండ్రులకు సమాజంలో అవమానాలు ఎదురవుతాయి.

స్వప్రయోజనాల కోసం దోపిడీలు చేయకండి..

మీ స్వలాభం కోసం ఎవరికీ చెడు చేయకూడదు. ఎవరి దగ్గర దోపిడీ చేయడం వంటివి చేయకండి. ఒకవేళ ఇలా చేస్తే మీరు కఠినమైన శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. అలాగే ఇతరులను మీ స్వప్రయోజనాల కోసం వాడుకున్నప్పుడు కూడా మీరు తాత్కాలికంగా సంతోషపడినప్పటికీ, దాని వల్ల మీకు తర్వాత కఠినమైన శిక్షలు అమలవుతాయి.

అన్యాయం, మోసం చేసే వ్యక్తులకు ఎప్పటికీ దాన ధర్మాలు చేయకండి. అలాంటి వ్యక్తులకు ఎంత వీలైతే అంత దూరంగా ఉండాలి. అయితే ఎల్లప్పుడూ మంచి లేదా నీతి నిజాయితీగా ఉండే వ్యక్తులతో కలిసి ఉండాలి. వీరి వల్ల సమాజంలో మీకు గౌరవం, ప్రతిష్ట లభిస్తుంది.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 16 అక్టోబర్2025

# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం తిన్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

### అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

### 7 నుంచి 9 రకాలు

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.

### 1. అలర్జిక్ ఆస్తమా- ఉబ్బసం

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ..



ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.

2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ూ%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

### 2. అలర్జిక్ రైనైటిస్

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరిం చడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

### 3. అలర్జిక్ సైనసైటిస్

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

### 4. అలర్జిక్ అర్టికేరియా

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణులైన వైద్యులను సంప్రదించాలి.

### 5. అలర్జిక్ కోలైటిస్

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

### ప్రధాన కారకాలు..

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

### చికిత్స విధానం

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

### యాంటీ ఐజీఈ థెరపీ

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

### ఔషధాలు

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

### కరోనా వ్యాక్సిన్ వల్ల

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.

---



# ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

### గుడ్డుతో లాభాలివే..

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.

2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.

4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.

5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.

7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



---

# యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్‌గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.

PRAJA PRASHNA
ప్రజా ప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
గురువారం 16 అక్టోబర్ 2025

## గాలికుంటు వ్యాధి నివారణ దిశగా పశువులకు ముందస్తు టీకాలు అత్యవసరం

**- బోయినిపల్లి మండల కేంద్రంలో 155 పశువులకు టీకాలు**

**- మండల పశు వైద్యాధికారి : డాక్టర్ ఎర్ర సతీష్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో బుధవారం పశువులకు గాలి కుంటువ్యాధి నివారణ చర్యలలో భాగంగా 155 గేదెలు,ఆవులు,ఎద్దులు, మూడు నెలల పైబడిన దూడలు/లేగలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని బోయినిపల్లి మండల ప్రాథమిక పశు వైద్యశాల అధికారి డాక్టర్ ఎర్ర సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమం అక్టోబర్ 15(బుధవారం) నుండి నవంబర్ 16, 2025, నెల రోజులపాటు కొనసాగనుందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పశువులను గాలి కుంటు వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తమ పశువులకు టీకా వేయించుకునే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని ఆయన డాక్టర్ సతీష్ పేర్కొన్నారు.

## కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించు తిరుగున్న కాపర్ దొంగ..!!

**- కోర్టు నిబంధనలు ఉల్లంగించిన తమ్మయ్య నాయుడు శ్రీరామ్..**

**- ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి.. ఎస్సై రవి..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబర్ 15: 2010 సంవత్సరంలో జూలూరుపాడు మండలంలోని పలు గ్రామాలలో రైతులు తమ వ్యవసాయ సాగు కొరకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లలోని కాపర్ కాయిల్స్ తీగలను దొంగలు అపహరించుకుపోయినారని అప్పటి జూలూరుపాడు అసిస్టెంట్ ఇంజనీర్ కడియాల కృష్ణార్జునరావు ఫిర్యాదు పై, అప్పటి జూలూరుపాడు ఎస్హెచ్ఓ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయగా, తమ్మయ్య నాయుడు శ్రీరామ్, తండ్రి పేరు చంద్రశేఖర్, యాదవ్ లారీ క్లీనర్ అశోక్ నగర్ కాలనీ, కొత్తగూడెం అను అతను కాపర్ కాయిల్స్ దొంగతనం చేసినాడని తెలిసినది. సదరు వ్యక్తిని జూలూరుపాడు పోలీస్ వారు రిమాండ్కు పంపడం జరిగినది. కొద్ది రోజులు జైలు జీవితం గడిపి ఆతర్వాత బెయిల్ పై రిలీజ్ అయిన తమ్మయ్య నాయుడు శ్రీరామ్ కోర్టు నిబంధనల ప్రకారం కోర్టు వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. కోర్టు నిబంధనలను ఉల్లంఘించిన క్రమంలో తమ్మయ్య నాయుడు శ్రీరాంపై కొత్తగూడెం అదనపు జెఎఫ్సీఎమ్ కోర్టు సెక్షన్ 82,83 సి.ఆర్.పి.సి ప్రకారం నోటీసులు జారీ చేయడం జరిగింది. ఇతడి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే జూలూరుపాడు పోలీస్ స్టేషన్, ఎస్హెచ్ఓ కి నేరుగా గాని, 8712682041 అనే నెంబర్ కి ఫోన్ చేసి గాని తెలియజేయాలని జూలూరుపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బాధావత్ రవి ఈ సందర్భంగా కోరారు.

## బాణాసంచా విక్రయాలకు అనుమతులు తప్పనిసరి సీఐ గోపి



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో పట్టణంలోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు ఒకటవ పట్టణ సీఐ గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదీపావళి పండుగ సందర్భంగా జాగ్రత్తలలో భాగంగా ఎవరైనా లైసెన్స్ లేకుండా మందుసామాగ్రి అమ్మిన, అక్రమంగా నిల్వఉంచిన లేదా విక్రయించిన, తయారు చేసిన వారి మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అట్లు సమాచారం తెలిసినయెడల వారు 112 కి డైల్ చేసి విషయం చెప్పగలరు లేదా దగ్గర లోని పోలీస్ స్టేషన్ కు వెళ్ళి సమాచారం తెలుపవచ్చు.వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని ఆయన తెలియజేశారు.

# సీజ్ చేయకుండా కాలక్షేపం ఎందుకు

**-రాజకీయ నాయకులు ఉంటే చర్యలు తీసుకోరా.?**

**-అధికారుల బాధ్యతారహిత్యంతో నియమ నిబంధనలు చెత్తబుట్టలోకా**

**-అక్రమ నిర్మాణాలను సీజ్ చేయాలని కమిషనర్ ఆదేశాలు ఉన్న సికింద్రాబాద్ సర్కిల్ కు వర్తించదా.?**

**-ప్రజా ప్రతినిధుల అండతోనే అక్రమ నిర్మాణాల జోరు**

**-డిప్యూటీ కమిషనర్ స్పందించే నా.? భవనాలు సీజ్ చేసేనా.?**









సీతాఫలమండి(ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో రాజకీయ నాయకుల ప్రజా ప్రతినిధుల అండతో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతుంది. అధికారులకు ఫిర్యాదులు చేసిన, పత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోకుండా కాలక్షేపం చేయడం వెనకాల లంచాల కోసమే ఆశ పడుతున్నారా.? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చాలావరకు సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్లో బిల్డర్లు చిన్న చిన్న గల్లీలలో 5, 6 అంతస్తుల అక్రమ అపార్ట్మెంట్ నిర్మాణాలు చేసి లక్షలలో అమ్ముకుంటారు. దానికి టౌన్ ప్లానింగ్ చైన్ మెన్, సెక్షన్ ఆఫీసర్, ఏసిపి, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ వరకు పూర్తిగా సహకరిస్తారు. ఎందుకంటే ఎవరి వాటా వాళ్లకు వెళుతుంది కాబట్టి ఇది అక్రమమని ఎవరైనా ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అధికారుల అవినీతి తీవ్ర స్థాయికి చేరింది. ప్రజల పక్షాన ప్రశ్నించి అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోమని గెలిపించిన కార్పొరేటర్లు అధికారులకు అండగా నిలిచి అక్రమాలకు సై అంటారు. బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి అధికారులు జంకడం విడ్డూరంగా మారింది. అక్రమ నిర్మాణాలలో ముందుగానే కార్పొరేటర్లు అందిన కాడికి దండుకొని అధికారులకు అది మనకు తెలిసిన వాళ్ళది లేదా నీకింత నాకింత అంటూ బేరసారాలు చేసి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోకుండా ముందుగానే సెటిల్మెంట్లు చేసుకుంటారు. ఇలా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాల దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా హ్యాపీగా జరుగుతుంది. బౌద్ధ నగర్ డివిజన్ పరిధిలో పక్కింటి నెంబర్ 12%-11-%1153 పక్కన ఒక భవనం 6 అంతస్తుల భారీ నిర్మాణం జరుగుతున్న బయట వైపు రంగులు వేసి లోలోపల పనులు చేస్తున్నారు. పక్కనే ఉన్న దానిపై చర్యలు తీసుకొని రాజకీయ నాయకుడి పేరుతో పేరుతో వెలుస్తున్న ఈ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా వదిలేయడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఎన్ని ఫిర్యాదు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు భవనాలను సీజ్ చేయకుండా కూల్చివేతలు చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు కాపాడడం వెనక అంతర్యం ఏమిటో జిహెచ్ఎంసి కమిషనర్ కె తెలియాలి. ఇంటి నెంబర్ 12-10-587/89/ఎ/1 మెడిబావి లో పాత భవనంపై రెండు అంతస్తులు అదనంగా వేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదంటే అధికారులు డ్యూటీ చేయడం మర్చిపోయారా.? అని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్లు ఉన్నత అధికారులు ప్రజావాణిలో కానీ ఇన్వార్డులో కానీ అక్రమ నిర్మాణాలపై ఈ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తే మరి దానిని అవినీతికి పాల్పడుతున్న ఏసీపీలకే ఫార్వర్డ్ చేసి చేతులు దులుపుకుంటారు. అంటే అర్థం చేసుకోవచ్చు డిప్యూటీ కమిషనర్ల జోనల్ కమిషనర్ల నిర్లక్ష్యం చాలా ఉందని అందుకోసమే చర్యలు తీసుకోవడం లేదు కాబట్టే ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ అంతస్తులు, అక్రమ అపార్ట్మెంట్లు తో నిండిపోయింది. దానితో ట్రాఫిక్, బోరు నీరు, తాగునీటి సమస్య, డ్రైనేజీ సమస్యలు వస్తున్నాయి. అయిన మన అధికారులు లంచాలు తీసుకోవడంలో అక్రమాలు చేయించడంలో తగ్గేదేలే అన్నట్లు మారారు. మరి పాలించే మంత్రులైన, ముఖ్యమంత్రి అయిన చర్యలు తీసుకుంటారా అంటే అది లేదు ఇలా తిల పాపం తలపిడికాడు అన్నట్లుగా వాళ్లు కూడా మౌనం వహించడంతో అవినీతి అక్రమాలే రాజ్యమేలుతున్నాయి. చర్యలు ఎవరు తీసుకుంటారు అంటే కోర్టును ఆశ్రయించాలి అందులో ఎన్నో మెలకలు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మున్సిపల్ శాఖకు అడ్వకేట్లుగా వ్యవహరిస్తారు ఇక వాళ్ల లంచాల దాహానికి అవినీతికి అంతే ఉండదు జిహెచ్ఎంసికి న్యాయం అనే మాట చేయకుండా ఎదుటి పార్టీకి అమ్ముడుపోయి పూర్తిగా అవినీతి చేయడంలో వాళ్ళని మించిన వాళ్లు మరొకరు లేరన్న ఆరోపణలు ఉన్నాయి. సికింద్రాబాద్ సర్కిల్లో రోజురోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే సికింద్రాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు స్పందించి కూల్చివేతలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# రాజేంద్రనగర్‌లో హైడ్రా ఆపరేషన్

**-పార్క్ స్థలాల కబ్జాకు చెక్**

**-రూ. 139 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**

**-అక్రమ ప్రహరీలు, షెడ్లు తొలగింపు**





రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రభుత్వ స్థలాలు, పార్కులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కొన్ని వందల నిర్మాలను హైడ్రా అధికారులు నేలమట్టం చేశారు. వేల కోట్ల విలువన ప్రభుత్వ భూములను కబ్జా చెర నుంచి విడిపించారు. కాలనీల రోడ్లను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చేశారు. పలువురు పార్కు స్థలాలు కబ్జా చేయగా వాటిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొచ్చారు. తాజాగా రాజేంద్రనగర్ పరిధిలోని బద్వేల్- ఉప్పరపల్లి గ్రామాలలో బుధవారం హైడ్రా ఆధ్వర్యంలో భారీగా ఆక్రమణల తొలగింపు చేపట్టారు. జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లోని కబ్జాకు గురైన 4 పార్కు స్థలాలకు హైడ్రా అధికారులు విముక్తి కల్పించారు. 19,878 గజాల స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న స్థలం విలువ రూ. 139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. సుమారు 120 ఎకరాల్లో హుడా (ఇప్పుడు హెచ్ఎండీఏ) అప్రూవల్‌తో ఏర్పాటు చేసిన జనచైతన్య లేఔట్‌లో పార్కుల స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయంటూ హైడ్రాకు ప్రజావాణి ద్వారా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. దీనిపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ఆక్రమణలు జరిగినట్లు ధృవీకరించారు.

నిర్ధారణ అనంతరం బుధవారం హైడ్రా సిబ్బంది పోలీసుల సహకారంతో ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారులు పార్కు స్థలాల్లో నిర్మించుకున్న ప్రహరీలు, షెడ్‌లు, చిన్న గదులను పూర్తిగా కూల్చివేశారు. ఆ తర్వాత తిరిగి ఆక్రమణ జరగకుండా ఉండేందుకు ఆ స్థలాల చుట్టూ ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు. ప్రజా ప్రయోజనాలకు కేటాయించిన పార్కులు, ఓపెన్ స్పేస్‌లు, రోడ్లు వంటి స్థలాలను కాపాడటంలో హైడ్రా తీసుకుంటున్న ఈ కఠిన చర్యలు ప్రభుత్వ భూముల ఆక్రమణదారులకు గట్టి హెచ్చరికగా నిలుస్తున్నాయి. స్వాధీనం చేసుకున్న ఈ స్థలాలను త్వరలో అభివృద్ధి చేసి, స్థానిక ప్రజలకు పార్కులుగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక ఇటీవల కూడా హైడ్రా పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడింది. నగర ప్రజల భవిష్యత్తు కోసమే అక్రమ కట్టడాలను కూల్చేస్తున్నట్లు కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.

# కల్తీ మద్యం ఘటనతో అలర్ట్

### షాపులు, బార్లకు ఏపీ సర్కార్ కొత్త రూల్స్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో అన్నమయ్య జిల్లాలో బయటపడిన కల్తీ మద్యం తయారీ వ్యవహారం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఈ ఘటనలో ఇద్దరు టీడీపీ నేతల్ని పార్టీ సస్పెండ్ చేయడంతో విపక్షాలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేసేందుకు అవకాశం లభించింది. ఆ తర్వాత ప్రభుత్వమే కల్తీ మద్యం కేసులో తవ్వేకొద్దీ షాకింగ్ వాస్తవాలు బయటికొస్తున్నందున సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో విమర్శలు మరింత ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో సర్కార్ కీలక ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రంలో నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు వీలుగా ఎక్సైజ్ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బార్లు, దుకాణాల్లో నాణ్యమైన మద్యం మాత్రమే అమ్మాలని



సూచించింది. ఎక్సైజ్ శాఖ సురక్షా యాప్ తో మద్యం బాటిళ్లపై కోడ్ స్కాన్ చేయాలని ఆదేశించింది. అమ్ముతున్నది నాణ్యమైన మద్యమేనని నిర్ధారించినట్లు షాపులు, బార్ల దగ్గర బోర్డులు పెట్టాలని ఆదేశించింది. అలాగే మద్యం బాటిళ్లపై సీల్, క్యాప్, హెూలోగ్రామ్ చెక్ చేయాలని సూచించింది.రాష్ట్రంలోని ప్రతీ మద్యం దుకాణం, బార్ లో డైలీ మద్యం రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించింది. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల్లో విస్తృత తనిఖీలు చేయాలని తెలిపింది. ఇలా చేసిన తనిఖీల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించింది. మద్యం డిపోల నుంచి అందిన మద్యం సీసాల్లో కనీసం 5 శాతం బాటిల్స్ స్కాన్ చేయాలని కోరింది. ఎక్కడైనా నకిలీ మద్యం గుర్తిస్తే వెంటనే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలని సూచించింది. అలాగే నకిలీ మద్యం దొరికితే సదరు షాపు లేదా బార్ లైసెన్స్ రద్దు చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దీంతో పాటు నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ ఉండేలా ఓ వ్యవస్థ అందుబాటులోకి తేవాలని కోరింది. వీటిలో వచ్చే ఫిర్యాదుల్ని 24 గంటల్లో విచారించి పరిష్కరించాలని సూచించింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588